


నేటి దినపత్రిక **సూర్య** www.suryaa.com

ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

ఆదివారం 31 ఆగస్టు 2025 పేజీలు 05


వరద పరిస్థితుల దృష్ట్యా

# ప్రజల రక్షణకు చర్యలు

2లో





- ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు
- లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు
- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

# చిన్న వయసులోనే మంచి అలవాట్లు నేర్చుకోవాలి

- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

2లో



## పూలాజీ బాబా ప్రవచనాలు, ధ్యాన బోధలు స్ఫూర్తిదాయకం

- ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్

**ఆసిఫాబాద్ ప్రతినిధి (జైనూర్ ),సూర్య మేజర్ న్యూస్ :**
శ్రీ సద్గురు పూలాజీ బాబా ప్రవచనాలు, ధ్యాన బోధలు స్ఫూర్తిదాయకమని ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్ అన్నారు. శనివారం జిల్లాలోని



జైనూర్ మండలం పాట్నాపూర్ గ్రామంలో గల సిద్దేశ్వర సంస్థాన్ లో నిర్వహించిన పూలాజీ బాబా 101వ జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్. పి. కాంతిలాల్ సుభాష్, కిన్వాట్ నియోజకవర్గ శాసనసభ్యులు భీమ్ రావు కేరం, ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, సంఘాల నాయకులతో హాజరై ప్రత్యేక పూజలు చేశారు. (మిగితా..3లో )



- బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

# పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం



**నిర్మల్ ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్ :**
జిల్లాలో పంట నష్టపోయిన రైతులందరికీ చెల్లిస్తామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ భరోసా ఇచ్చారు. శనివారం బాసర మండలంలోని బిద్రెల్లి గ్రామంలో ఇటీవల భారీ వర్షాలు కురిసి, వరదల వల్ల నష్టపోయిన పంటలను కలెక్టర్ పరిశీలించారు. స్థానిక రైతులు వ్యవసాయ శాఖ అధికారులతో మాట్లాడుతూ నష్టపోయిన పంటలకు సంబంధించిన వివరాలను వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నష్టపోయిన ప్రతి ఎకరాకు సంబంధించిన పంట వివరాలను పకడ్బందీగా నమోదు చేసి ప్రతిపాదనలు ప ం పా ల న్నా ర ు . నష్టపోయిన ప్రతి రైతుకు పంట నష్టపరిహారం సహాయం అందేలా చర్యలు చేపట్టాలన్నారు. పంట నష్టపోయిన రైతులు ధైర్యపడవద్దని, ప్రభుత్వం నుంచి అందాల్సిన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని వారికి హామీ ఇచ్చారు.అనంతరం బాసర గోదావరి నది ప్రవాహాన్ని బ్రిడ్జ్ సమీపంలో పరిశీలించారు. కలెక్టర్ మాట్లాడుతూ మిగితా..2లో

## యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిజికల్ ఐడియాథాన్






- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


**మంచిర్యాల,ఆగస్టు 30,సూర్య మేజర్ న్యూస్ :**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇన్నోవేషన్ ఫర్ తెలంగాణ యూత్ (ఐ4టివై) 2.0, తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ (టాస్క్) ఆధ్వర్యంలో ఫిజికల్ ఐడియాథాన్ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఒక్కరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా ఉపాధి కల్పన అధికారి రవికృష్ణ, టాస్క్ జిల్లా మేనేజర్ సాయికుమార్, ఐ4టివై ప్రాజెక్టు మేనేజర్ బాలు ప్రవరాఖ్య, హెడ్ హెల్డ్ హై ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి హాజరై ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ "సామాజిక ఆవిష్కరణలు - సరళమైన జీవితానికి" అనే నినాదంతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మిగితా..2లో

శాంతిభద్రతల పర్యవేక్షణలో

# కఠిన చర్యలు

- గణపతి నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి - సిరికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్





**సిరికొండ, ఆగస్టు 29 సూర్య మేజర్ న్యూస్**
రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశించారు. సిరికొండ పోలీస్ స్టేషన్‌ను పరిశీలించిన ఆయన సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు.ముందుగా స్టేషన్ ఆవరణను పరిశీలించిన జిల్లా ఎస్పీ, పరిశుభ్రతతో స్టేషన్ నిర్వహణ ఉండాలని సూచించారు. వాహనాల కేసులు, రికార్డులపై సిబ్బందిని అడిగి తెలుసుకుని ప్రతి రికార్డు ఎప్పటికప్పుడు నవీకరించాల్సిందిగా ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, వారి సమస్యలను త్వరగా పరిష్కరించడంతో ప్రజల్లో పోలీసులపై విశ్వాసం పెరిగేలా కృషి చేయాలని సూచించారు. ( మిగితా..2లో )

సూర్య నేటి దినపత్రిక www.suryaa.com

ఆదివారం 31 ఆగస్టు 2025

# వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజలకు రక్షణ చర్యల

**- ఎల్లంపల్లి ప్రాజెక్టు లోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు - లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలింపు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

భారీ వర్షాల కారణంగా ఏర్పడుతున్న వరద పరిస్థితుల దృష్ట్యా ప్రజల రక్షణ కొరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి నది తీరంలో, మాతా శిశు ఆసుపత్రి, రామ్ నగర్ ప్రాంతాలలో వరద పరిస్థితిని డి.సి.పి.ఎ.భాస్కర్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సంపత్, ఎ.సి.పి. ప్రకాష్,మండల తహసిల్దార్ రఫతుల్లాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి 8 లక్షల క్యూసెక్కుల వరద నీరు





చేరిందని తెలిపారు. నది తీర ప్రాంతాలలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అధికార యంత్రాంగం సమన్వయంతో రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఎగువన ఉన్న ఎస్.ఆర్.ఎస్.పి., కడెం ప్రాజెక్టుల నుండి వరద నీటిని విడుదల చేయడంతో, జిల్లాలోని వాగులు, చెరువుల నుండి అదనంగా వరద నీటిని కలుపుకొని 8 లక్షల క్యూసెక్కుల నీరు ఎల్లంపల్లి ప్రాజెక్టులోనికి ఇన్ ఫ్లో అవుతుందని తెలిపారు. వరద నీటి కారణంగా మొదట ప్రభావితమయ్యే మాత శిశు ఆసుపత్రి నుండి గర్భిణీలు, బాలింతలు, పిల్లలను ఇతర ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రులకు తరలించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల నుండి 27 కుటుంబాలను పునరావాస కేంద్రాలకు తరలించి రక్షణ చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, నివాస ప్రాంతాలలో వర్షపు నీటి నిల్వలను తొలగించి, దోమల అభివృద్ధిని అరికట్టే దిశగా ఆయిల్ బాల్స్, బ్లీచింగ్ పౌడర్ పిచికారి చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజలకు ఎలాంటి త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన ప్రాంతాలలో నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేయడం జరుగుతుందని, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా వైద్య శిబిరాలు నిర్వహించి వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. వాగులు, నది ఉధృతంగా ప్రవహిస్తున్నందున సమీప ప్రాంతాలకు ఎవరు వెళ్లకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని, రెవెన్యూ, పోలీస్, మున్సిపల్/పంచాయితీ శాఖల సమన్వయంతో ప్రజా రక్షణ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ నేపథ్యంలో చేపల వేటకు ఎవరు వెళ్లకూడదని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు చోటు లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా విద్యుత్ సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అత్యవసర పరిస్థితులలో ప్రజలకు తక్షణ సహాయం, సమాచారం అందించేందుకు జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ 08736-250501 నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని, 24 గంటలు అందుబాటులో ఉంటూ తక్షణ సహాయం అందించేందుకు సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న వయసులోనే మంచి అలవాట్లు నేర్చుకోవాలి

**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ (బోరజ్), ఆగస్టు 30సూర్య మేజర్ న్యూస్**

ఆరోగ్య పాఠశాలలో భాగంగా గిమ్మలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, ఆరోగ్యపరమైన అలవాట్లు చిన్న వయసులోనే అలవర్చుకోవడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. శుభ్రత, పౌష్టికాహారం, వ్యాయామం వంటి




అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు.మానసిక, శారీరక ఆరోగ్యం మన భవిష్యత్తును నిర్ణయిస్తాయని విద్యతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి, అని తెలిపారు.అనంతరం కలెక్టర్ పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అందరూ కృషి చేయాలని కోరారు .ఈ సందర్భంగా ఈ రోజు టాపిక్ వ్యక్తిత్వ మానసిక వికాసానికి ప్రాధాన్యత లో భాగంగా ఆరోగ్యపరంగానే కాదు, వ్యక్తిత్వ వికాసం , మానసిక వికాసం కూడా విద్యార్థుల అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు.విద్యార్థులు పాఠశాలలో అభ్యాసించే ప్రతి విషయం, వారి వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దే అవకాశంగా మారాలన్నారు. సానుకూల ఆలోచన, ఆత్మవిశ్వాసం, సామూహిక వ్యవహార శైలి వంటి అంశాలు మానసిక వికాసానికి మార్గం వేస్తాయి,"అని కలెక్టర్ వివరించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఆరోగ్యంపై ప్రదర్శనలు నిర్వహించగా, మానసిక ఆరోగ్యంపై ఉపన్యాసాలు, చర్చలు చేపట్టారు.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పద్మజ, రిసోర్స్ పర్సన్ అజయ్, ఉపాధ్యాయులు,, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత, అధ్యాపకులలో వ్యవస్థాపక స్ఫూర్తిని పెంపొందించేందుకు ఫిజికల్ ఐడియాథాన్

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**మొదటి పేజీ తరువాయి...**

అభివృద్ధిలో నూతన ఆవిష్కరణలు ప్రాధాన్యమని, ప్రజా ప్రయోజనకర ఆవిష్కరణల ద్వారా అవసరాలు సమకూర్చడంతో పాటు వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చని, సమాజానికి లబ్ధి చేకూరుతుందని తెలిపారు. ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం ద్వారా సృష్టించిన ఆవిష్కరణలను అమలు చేసే విధానాన్ని వివరించడం, ఆవిష్కరణలను అమలు చేయడం



కొరకు చేపట్టవలసిన విధానాలను తెలియజేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయమని, ఇందులో ఎంపికైన ఆవిష్కరణలను రూపొందించిన ఆవిష్కర్తలకు 6 నెలలు శిక్షణ అందించి ప్రజా ప్రయోజనకరంగా వ్యాపార అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఉద్యోగం చేయడం కంటే ఉపాధిని సృష్టించి మరింత మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం మంచి అవకాశం అని తెలిపారు. ఈ కార్యక్రమానికి 160 మంది అభ్యర్థులు నమోదు చేసుకోగా 140 మంది హాజరయ్యారని తెలిపారు. ఐడియాథాన్ కార్యక్రమంలో 18- 35 సంవత్సరాల వయసు గల యువత, అధ్యాపకులు వాస్తవ ప్రపంచ సవాళ్లను పరిష్కరించేందుకు వినూత్న ఆవిష్కరణలను సిద్ధం చేసి వ్యవస్థాపక విద్య అభివృద్ధి చేసేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం మంచిర్యాల జిల్లాకు చెందిన మిమ్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు దినేష్ కార్తీక్ టీం తయారు చేసిన ప్రోటో టైపు ఆవిష్కరణలను పరిశీలించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లిస్తాం

**- బాసర గోదావరి పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**

**- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**మొదటి పేజీ తరువాయి...**

ఎగువ ప్రాంతం నుంచి నీటిని వదిలి నందున గోదావరి నది మునుపెన్నడూ లేని విధంగా ఉధృతంగా ప్రవహిస్తుందని, లోతట్టు ప్రాంత ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. ప్రజలు ఎవరు నీటి



ప్రవాహం వైపుకు వెళ్లకుండా ఉండాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా స్థానికంగా ఎస్డిఆర్ఎఫ్ బృందాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రవాహం వైపునకు వెళ్లకుండా నియంత్రించేలా పోలీసు వారు పటిష్ట పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఆయా ప్రాంతాలలో పికెటింగ్ కేంద్రాలు నిరంతరం నిర్వహించాలని పోలీసులను ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏర్పడిన ఆస్తి, పంట నష్టానికి సంబంధించిన వివరాలు ఆయా శాఖల అధికారులు సేకరిస్తున్నారని, త్వరలోనే ఈ వివరాలన్నింటినీ ప్రభుత్వానికి పంపి, నష్టపరిహారం, దెబ్బతిన్న వసతులకు సంబంధించి మరమ్మత్తులు చేపడతామని తెలిపారు.ఆ తర్వాత ఆలయం సమీపంలో వరద ప్రభావిత ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు. వరద నీటిని ఖాళీ చేయించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పరదల వల్ల ప్రజలకు ఎటువంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు మెరుగైన పారిశుద్ధ్య పనులు చేపట్టాలన్నారు.ఈ సందర్శనలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్ కిషోర్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పర్యవేక్షణలో కఠిన చర్యలు

**- గణపతి నవరాత్రులు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి**

**- సిరికొండ పోలీస్ స్టేషన్ ను సందర్శించిన**

**- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**

**మొదటి పేజీ తరువాయి..**

ముఖ్యంగా చోరీ కేసుల దర్యాప్తు వేగవంతం చేసి దొంగలను పట్టుకుని బాధితులకు న్యాయం చేయాలన్నారు. రాత్రి సమయంలో పెట్రోలింగ్ పెంచాలని, ఫింగర్ ప్రింట్ పరికరాలను వినియోగించి తనిఖీలు జరపాలని ఎస్పీ ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ఓపెన్ డ్రింకింగ్ తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని సూచించారు. రానున్న లోక్ అదాలత్‌లో పెండింగ్ కేసులను పూర్తి చేయాలని తెలిపారు. మండల పరిధిలో గుడుంబా తయారీని ఎట్టి పరిస్థితుల్లోనూ అరికట్టాలని, అవసరమైతే బైండోవర్ చర్యలు తీసుకోవాలని ఎస్పీ హెచ్చరించారు. పోయిన మొబైల్ ఫోన్లను తిరిగి పొందేందుకు సీఈఐఆర్ సద్వినియోగం చేయాలని సిబ్బందికి సూచించారు. వీలైనంత వరకు సిబ్బందికి వారాంతపు సెలవులు ఇవ్వాలని, క్రమబద్ధంగా విధులు సర్దుబాటు చేయాలని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్ , ఇచ్చోడా సీఐ బండారి రాజు, సిరికొండ ఎస్ఐ ఎస్.పూజ తదితరులు పాల్గొన్నారు.

## పంట నష్టం అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక పంపిస్తాం

**కడెం,ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్ :**

శ్రీరామ్ సాగర్ ప్రాజెక్ట్ నుండి గేట్లు ఎత్తి నీటిని వదలడంతో గోదావరి నిండుగా ప్రవహించి రైతుల పొలాల్లోకి నీళ్ళు చేరి పంట నష్టం వాటిల్లింది. వివరాల్లోకి వెళితే కడెం మండలం లింగాపూర్ గ్రామంలో గోదావరి ఉధృతంగా ప్రవహించడంతో గోదావరి పరివాహక ప్రాంతంలోని పొలాల్లోకి వరద నీరు వచ్చి చేరి సుమారుగా 200 ఎకరాల వరకు పంట నష్టం వాటిల్లింది అని గ్రామ రైతులు ఎమ్మార్వో ప్రభాకర్ కు తెలుపగా , శనివారం రోజున ఎమ్మార్వో ప్రభాకర్ వరద ప్రభావిత ప్రాంతానికి వెళ్లి, నష్టపోయిన పంటలను రైతులతో కలిసి పర్యవేక్షించారు. వరద ఉధృతి తగ్గగానే పంట నష్టాన్ని అంచనావేసి, ప్రభుత్వానికి నివేదిక పంపిస్తామని ఎమ్మార్వో తెలిపారు. ఇందులో రైతులు లచ్చన్న,నాగేష్,గంగన్న,రాజు,మల్లేష్,రంజిత్, మాదాసు రాజేశ్వర్ తదితర నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.



## పూలాజీ బాబా ప్రవచనాలు, ధ్యాన బోధలు స్ఫూర్తిదాయకం - ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గొడం నగేష్

**మొదటి పేజీ తరువాయి...**



ఈ సందర్భంగా ఆదిలాబాద్ పార్లమెంటు సభ్యులు మాట్లాడుతూ పూలాజీ బాబా చూపిన ఆధ్యాత్మిక, ధ్యాన సన్మార్గాలు ఎంతో గొప్పవని, తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా మహారాష్ట్ర, ఇతర రాష్ట్రాలలో బాబా ప్రవచనాలు, బోధనల వల్ల ఎన్నో కుటుంబాలు ఆధ్యాత్మిక మార్గంలో నడుస్తున్నాయని తెలిపారు. సమాజంలో అన్ని వర్గాలను ఏకతాటిపైకి తీసుకువచ్చి ఆధ్యాత్మిక సన్మార్గాన్ని చూపిన మహనీయుడని తెలిపారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పూలాజీ బాబా ప్రజల జీవితాలలో మార్పు రావాలని చేసిన ఆధ్యాత్మిక సేవలు చిరస్మరణీయమని, మహనీయులు అందించిన బోధనలు ముందు తరాల వారికి అందే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. ప్రజలంతా ఆధ్యాత్మిక శాంతి మార్గంలో నడవాలని, మానవ సేవయే మాధవ సేవగా పులాజీ బాబా కృషి చేశారని తెలిపారు. ప్రతి మనిషి పని చేసుకుంటూ తాను అనుకున్న పనులు అవుతాయనే నమ్మకంతో సన్మార్గంలో నడవాలని తెలిపారు. పూలాజి బాబా తపస్సు చేసిన దామాజీ లోయకు రోడ్డుతో పాటు మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వ ఆదేశాల మేరకు కృషి చేస్తామని తెలిపారు. పూలాజీ బాబా జయంతి వేడుకలకు హాజరైన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.



వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం, ఆధ్యాత్మిక మార్గాలపై ఎగ్జిబిషన్ స్టాళ్ల ఏర్పాటు, అధిక సంఖ్యలో భక్తులు హాజరు కావడంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ సమన్వయంతో బందోబస్తు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అనంతరం సద్గురు పూలాజీ బాబా జీవిత చరిత్ర, ప్రవచనాల ధ్యాన మార్గాలపై మాలి సంఘం రాష్ట్ర అధ్యక్షులు సుకుమార్ కొటు కులే, భక్తురాలు కమల రచించిన గ్రంథాలను, క్యాసెట్ ను ఆవిష్కరించారు. జయంతి వేడుకలలో పాల్గొన్న భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర ప్రత్యేక ఉపపాలన అధికారి రాందాస్, ఆదిలాబాద్ డి.ఎస్.పి. రఘునాథ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, ఉట్నూర్ పి.వి.పి.జి. ఎ.పి.ఓ. మెస్రం మనోహర్, మహారాష్ట్ర మాజీ మంత్రి శివాజీ రావు, మాజీ శాసనసభ్యులు ఉత్తం రావు ఇంగ్లె, జైనూర్, ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మెత విశ్వనాథ్ రావు, ఉత్తం రావు, ఆదిలాబాద్ గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నరసయ్య, ఆసిఫాబాద్ విద్యుత్ శాఖ ఎస్. ఈ. శేషరావు, సంబంధిత శాఖల అధికారులు, సంఘాల ప్రతినిధులు, సిద్దేశ్వర సంస్థాన్ కమిటీ ప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## వరద నష్టం నివారణ చర్యలు త్వరితగతిన చేపడతాం

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**ముథోల్,ఆగస్టు30,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో భారీ వర్షాలు కురిసిన నేపథ్యంలో ఏర్పడిన వరద నష్టాలపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ శనివారం సోన్ మండలంలో పర్యటించారు. ఇటీవల



వర్షాల కారణంగా ప్రభావితమైన ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, ప్రజలు, రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,భారీ వర్షాల వలన జరిగిన నష్టాలనుఅధికారులు ఇప్పటికే నష్ట నివారణ ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని తెలిపారు. పంట నష్టం ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపి సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తి వరద నీటిని దిగువకు వదులుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. పశు కాపరులు, చేపలు పట్టేవారు జాగ్రత్తగా ఉండాలని, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబరు 9100577132ను సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భనలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసిల్దార్ మల్లేష్, రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన డీసీపీ

**లక్షెట్టిపేట, ఆగస్టు 30,సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని పోలీస్ స్టేషన్ ను శనివారం డీసీపీ భాస్కర్ సందర్శించారు. పోలీస్ అధికారులు పూలమొక్కలను డీసీపీకి అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డిసిపి ఎ.భాస్కర్ మాట్లాడుతూ.. పోలీస్ స్టేషన్ రిసెప్షన్,




సిసిటిఎన్ఎస్ విభాగాల పనితీరును సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించినవి క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించి సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది అని తెలిపారు. బాధితులు, ప్రజలు అందించే ఫిర్యాదుల పై అధికారులు తక్షణమే స్పందించాలని సూచించారు. ఈ తనిఖీల్లో డీసీపీ తో పాటు మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, సిఐ రమణ మూర్తి , ఎస్సై సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలు ఖచ్చితంగా పాటించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి రెవెన్యూ, పోలీసు, రవాణా,రోడ్లు-భవనాలు శాఖ,జాతీయ రహదారుల సంస్థ అధికారులు, ఆర్.టి.సి. అధికారులు,మున్సిపల్ కమీషనర్లు, వైద్య ఆరోగ్యశాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులపై పశువుల వల్ల జరిగే ప్రమాదాలను నివారించేందుకు పశువులను తరలించేందుకు జిల్లా కేంద్రంలో గోశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, రోడ్డు భద్రతా నిబంధనలు ఉల్లంఘించడంపై కఠిన చర్యలు తీసుకోవాలని, మద్యం సేవించి వాహనం నడుపుతూ 2వ సారి పట్టుబడితే లైసెన్స్ రద్దు చేయాలని తెలిపారు. భవనాలలో సెల్లార్ ను పార్కింగ్ కోసం మాత్రమే



వినియోగించాలని, అద్దెకు ఇవ్వకూడదని తెలిపారు. జాతీయ రహదారి 63కి ఇరువైపులా షోల్డర్లు, వంతెనలు, కల్వర్టులకు పెయింటింగ్, క్రాస్-డ్రైనేజ్ వ్యవస్థ, నాలుగు వరుసల కాన్ఫిగరేషన్ నవీకరణ అంశాలపై పర్యవేక్షించాలని తెలిపారు. మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు - టర్న్, ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డుల ఏర్పాటు, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో అవసరం ఉన్న ప్రాంతాలను గుర్తించి వాహనాల వేగ నియంత్రణ, సూచిక బోర్డులు, రేడియమ్స్, లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ క్రమంలో అవసరమైన అటవీ అనుమతులు పొందాలని తెలిపారు. జిల్లాలోని జన్నారం మండలం పొనకల్, శ్రీరాంపూర్ ఆర్.టి.సి. బస్టాండ్‌లో బస్సులు రోడ్డుపై నిలుపడంతో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, బస్టాండ్ లోపలికి వెళ్ళి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మంచిర్యాల పట్టణం, మందమర్రి మండల కేంద్రం లోని రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జిల వద్ద రోడ్లపై కూరగాయల విక్రయం ద్వారా వాహన రాకపోకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మంచిర్యాల, బెల్లంపల్లి ఎ.సి.పి.లు ప్రకాష్, రవికుమార్, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, రోడ్లు-భవనాలు, జాతీయ రహదారుల సంస్థ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

### - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి

**పెంచికల్ పేట్,ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. శనివారం జిల్లాలోని పెంచికల్ పేట మండల కేంద్రంలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, తరగతి గదులు, భోజనశాల, పరిసరాల పరిశుభ్రత, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ పాఠశాలలలో




విద్యార్థులకు త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదులు, ప్రహరీ గోడ సదుపాయాలు కల్పించడంతో పాటు మధ్యాహ్న భోజనంలో పోషక విలువలతో కూడిన మెనూ అమలు చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులకు అందించే విద్యా బోధన, మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. మధ్యాహ్న భోజనం తయారీలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులు వినియోగించాలని, వంట సమయంలో శుభ్రత పాటించాలని, విద్యార్థులకు శుద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. మండల కేంద్రంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునే విధంగా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. కొనసాగుతున్న ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం దహేగాం మండల కేంద్రంలో వినాయక నవరాత్రుల అనంతరం గణేష్ విగ్రహాల నిమజ్జన ప్రదేశాన్ని పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, విద్య బోధన తీరును పరిశీలించారు. కాగజ్ నగర్ పట్టణంలోని పెద్దవాగు వద్ద ఏర్పాటు చేసిన వినాయక నిమజ్జనం ప్రదేశాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా బందోబస్తు పటిష్టంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి బదిలీలు

**ఆదిలాబాద్,ఆగస్టు30, సూర్య మేజర్ న్యూస్**

గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ముఖ్య కార్యనిర్వహణాధికారి ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ మండలాలలో క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది




అయిన కమ్యూనిటీ కోఆర్డినేటర్ లు, మాస్టర్ బుక్ కీపర్‌లు, పారాలీగల్ లు , మండల సమాఖ్య క్లస్టర్ కోఆర్డినేటర్ లకు శనివారం జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో బదిలీల ప్రక్రియ చేపట్టడం జరిగింది. ఇందులో భాగంగా జిల్లాలోని 17 మండలాల్లో పనిచేస్తున్న 107 మంది క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బందికి వారు ప్రస్తుతం పనిచేస్తున్న స్థానం కాకుండా వారి స్వంత క్లస్టర్ పరిధి కాకుండా వారి సీనియారిటీ ప్రకారం ఎంపిక చేసుకున్న స్థానాలకు అవకాశం కల్పిస్తూ బదిలీ ప్రక్రియను పూర్తి చేయడం జరిగింది.ఈ కౌన్సెలింగ్‌లోట్రైనీ కలెక్టర్ సలోని,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి రవీందర్, అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి , జిల్లా స్థాయిలో పనిచేసే ఏ.పి.యం లు పాల్గొనడం జరిగింది.

## భార్యాభర్తల మధ్య గొడవలో గాయపడ్డ భర్త

**బెల్లంపల్లి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

భార్య భర్త ల మధ్య జరిగిన గొడవలో భర్త కు తీవ్రంగా గాయపడ్డ సంఘటన బెల్లంపల్లి మండలం రవీందర్ నగర్‌లో శనివారం జరిగింది. భీమిని మండలం కేస్లాపూర్ గ్రామానికి చెందిన మాదాసు రాజేష్ అనే వ్యక్తి



రవీందర్ నగర్‌కు చెందిన తోట శైలజ అనే యువతని 20215 నవంబర్ 26 వివాహం చేసుకుని అత్త వారింటివద్దే ఇల్లరికం ఉంటున్నాడు. శనివారం అతిగా మద్యం సేవించి భార్యను బూతులు తిడుతూ ముఖంపై పిడి గుద్దులు గుద్దాడని, కర్రతో చావ బాదేందుకు ప్రయత్నించగా తన తండ్రి తోట రాములు,బాబాయ్ లక్ష్మణ్‌లు అడ్డుకున్నారని శైలజ తెలిపింది. ఇదే క్రమంలో తన భర్త రాజేష్ తాగిన మత్తులో అదుపుతప్పి ఇంటికి ఉన్న గేటును తాకి ఎదురుగా ఉన్న రోడ్డుపై పడడంతో తలకు గాయాలైనట్లు ఆమె తెలిపింది. పదేళ్ల నుండి తన భర్త నిత్యం తాగి వచ్చి నరకం చూపిస్తున్నాడని శైలజ వాపోయింది. గాయపడి రాజేష్‌ను స్థానికులు బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటన పై తాళ్ళ గురిజాల పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## విప్లవకారుడు కనైలాల్ దత్తా జయంతి వేడుకలు

**మందమర్రి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

స్వతంత్ర ఉద్యమ పోరాటంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాటం చేసిన పశ్చిమ బెంగాల్ జుగంతర్ గ్రూప్ కు చెందిన విప్లవకారుడు కనైలాల్ దత్తా జయంతి సందర్భంగా ఆర్మీ మాజీ సైనికుడు రాజేష్ పివ్వాల్ – రాణి పివ్వాల్ దంపతుల ఆధ్వర్యంలో జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించారు.



పట్టణంలోని తన నివాసంలో శనివారం ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో కనైలాల్ దత్తా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ సైనికుడు రాజేష్ పిహ్వల్ మాట్లాడుతూ కనైలాల్ దత్త పశ్చిమ బెంగాల్ లోని చందన్ నగర్ లో 30 ఆగస్టు 1888 వ సంవత్సరంలో జన్మించిన ఆయన తన చిన్నతనం నుంచే భారతీయ స్వాతంత్ర ఉద్యమంలో చురుగ్గా పాల్గొనేవాడని, బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన జాతీయవాదని పేర్కొన్నారు. ఇలాంటి స్వతంత్ర సమరయోధుల త్యాగాలను మనం ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరిలో దేశభక్తిని పెంపొందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా వెల్పర్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షుడు సుద్దాల ప్రభుదేవ్, జిల్లా అధ్యక్షుడు నంది పాట రాజ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు జావీద్, సభ్యులు నక్క శ్రీహరి, వలస శ్రీ చరణ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

### - గోదాములో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలను పరిశీలన

**నిర్మల్ ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

కలెక్టరేట్ సమీపంలోని ఈవిఎం గోదామును శనివారం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తనిఖీ చేశారు. గోదాములో భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాలు, ఫైర్ సేఫ్టీ పరికరాలను పరిశీలించారు. ఈవిఎం భద్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం చేయరాదని, గోదాములో 24 గంటల పహారా



ఉండేలా చూడాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి రికార్డులు సక్రమంగా నమోదు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచనలు చేశారు.ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఏవో సూర్యారావు, అధికారులు పాల్గొన్నారు.

## భక్తి మార్గంతోనే శాంతి, సౌభ్రాతృత్వం

### - మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు

**మంచిర్యాల,ఆగస్టు30,సూర్య మేజర్ న్యూస్ :**

భక్తి మార్గంతోనే సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొంటుందని మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని



వంద ఫీట్ల రోడ్డులో గల అంజనీ పుత్ర సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన గణ నాథునికి మంచిర్యాల ఆర్డీఓ శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం 3000మందికి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ సమాజంలో ప్రతీ ఒక్కరూ భక్తి మార్గంలో పయనించి సమాజంలో మార్పు తీసుకు రావాలన్నారు అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి లను అభినందించారు. అంజనీ పుత్ర సంస్థ చైర్మెన్ గుర్రాల శ్రీధర్, మేనేజింగ్ డైరెక్టర్ పిల్లి రవి మాట్లాడుతూ సమాజ సేవ కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంజనీ పుత్ర సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లు సూరినేని కిషన్, కాసర్ల సదానందం, డైరెక్టర్ లు, సంస్థ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన

### మహిళ కార్మికురాలికి ఘనంగా సన్మానం

**రామకృష్ణాపూర్ ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి ఏరియా రామకృష్ణాపూర్ సివిల్ ఇంజనీరింగ్ కార్యాలయంలో గత 37 సంవత్సరాలుగా పనిచేస్తున్న చీర్ల లక్ష్మి శనివారం ఉద్యోగ విరమణ పొందడం జరిగింది, రామకృష్ణా పూర్ సివిల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ కార్మికుల్లో లక్ష్మి చివరి మహిళ కావడం విశేషం, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సివిల్ డి వై ఎస్ ఈ శ్రీధర్ పాల్గొని ప్రసంగించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కఉద్యోగి తమ జీవితంలో ఏదో ఒక రోజు ఉద్యోగ విరమణ చేయవలసిందే అని అన్నారు. మహిళా కార్మికురాలైన లక్ష్మి తన కర్తవ్య నిర్వహణలో అందరి మన్ననలు పొందిందని తన శేష జీవితం అష్ట ఐశ్వర్యాలతో ఆరోగ్యంగా ఉండాలని కోరారు ఈ కార్యక్రమంలో జెఈ దేవకుమార్, జెఈ విజయకుమార్, జెటిఓ రాజయ్య, సూపర్వైజర్ సమ్రాన్, సదానందం, ఏఐటీయూసీ ఫిట్ సెక్రటరీ ముకుంద రెడ్డి, ఐఎన్టియుసి ఫిట్ సెక్రెటరీ గుర్రం శ్రీనివాస్, టీబీజీకేస్ నాయకులు బాబురావు, ఫిట్ సెక్రటరీ సంతోష్, ఇతర ఉద్యోగులు, కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు.



## రాజకీయ పార్టీ నాయకులతో సమావేశం

**కాసిపేట, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ అద్వరములో 2వ సాధారణ స్థానిక సంస్థ ఎన్నికలు 2025 సర్పంచ్/వార్డ్ మెంబెర్ ఎన్నికల డ్రాఫ్ట్ ఫోటో ఓటర్ జాబితా, డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ ల



జాబితా అభ్యంతరల పైన వివిధ రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుండి మైదం రమేష్, బిఆర్ఎస్ పార్టీ నుండి బొల్లు రమణ రెడ్డి, బిజెపి నుండి సూరం సంపత్, పాల్గొన్నారు. కార్యక్రమంలో అగ్గి సత్తయ్య ,వాసుదేవ్, సీనియర్ సహాయకులు లక్ష్మీనారాయణ తదితరులు ఉన్నారు.

## ఎస్టీ రిజర్వేషన్ కోటా తొలగించి ముస్లీంగా పరిగనించాలి

**కాసిపేట, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలం చిన్న ధర్మారం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ భూక్య సునీత అలియాస్ షేక్ సనాకు సంబందించి రిజర్వేషన్ విషయంలో



చర్యలు తీసుకోవాలని బీజేపీ మండల అధ్యక్షులు సూరం సంపత్ కుమార్ డిమాండ్ చేశారు. శనివారం కాసిపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సత్యనారాయణ సింగ్ కు వినతి పత్రం అందించారు. మాజీ సర్పంచ్ భూక్య సునీత ముస్లిం గా మతం మార్చుకుందని, కాని ఎస్టీ కోటా కింద రిజర్వేషన్ పొందుతుందన్నారు. అక్రమంగా ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రం, ఓటు హక్కు కలిగి ఉందని, ఎస్టీ కోటా నుంచి తొలగించి, ముస్లిం గా నమోదు చేయాలని కోరారు.

## అడెల్లీ మహా పోచమ్మ బహిరంగ వేలం పాట ప్రకటన

**సారంగాపూర్,సెప్టెంబర్ 01,సూర్య మేజర్ న్యూస్**




అడెల్లి మహా పోచమ్మ ఆలయం వద్ద పలువస్తులను అమ్ముకునేందుకు బహిరంగ వేలం ప్రకటనను ఆలయ అధికారులు విడుదల చేశారు.ఆలయం వద్ద కొబ్బరి కాయలు,ప్యాలలు,పుట్నాలు,అమ్ముకునే [illegible], కంకణాలు,ఫొటోలు,అమ్ముకునే హక్కు,టోల్ టాక్స్ వసూలు కొరకు బహిరంగవేలం సెప్టెంబర్ 6 వ తేదీ,శనివారం రోజు ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తెలిపారు.వేలంలో హక్కులు పొందినవారికీ 07/09/2025 నుండి 06/09/2026 వరకు కాల పరిమితి ఉంటుందని, ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనాలని కోరారు.

## రైతులకు ప్రభుత్వం వెంటనే పంట నష్టం పరిహారం చెల్లించాలి - సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ డిమాండ్

**సోన్, ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్:**

వర్షాల ప్రభావంతో భారీగా పంటలు మునిగి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించాలని నిర్మల్ సిపిఎం బృందం డిమాండ్ చేశారు. వరదలతో నీట మునిగిన గ్రామాలను పరిశీలించడానికి సిపిఎం నిర్మల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బృందం శనివారం సోన్ మండలం కుచన్ పెల్లి సమీపంలోని నిరటి వాగు, మాదాపూర్, జఫ్రాపూర్ గ్రామాలను సందర్శించింది. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర నాయకులు ఉడుత రవీందర్ మాట్లాడుతూ సోన్ కుచన్ పెల్లి, మాదాపూర్, జఫ్రాపూర్ ప్రాంతాల్లో దాదాపు 3,000 ఎకరాల పంటలు నష్టపోయాయి. రైతులు వేసిన వరి, పసుపు, మొక్కజొన్న, సోయాబీన్ పంటలు పూర్తిగా నీట మునిగిపోయాయి. ఈ నష్టానికి ప్రభుత్వం యుద్ధప్రతిపాదికపై తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ కార్యదర్శి గౌతమ్ కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నూతన కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఫసి ఉద్దీన్, తొడసం శంభు, నాగెల్లి నర్సయ్య, డాకూరు తిరుపతి, చుంచుల నారాయణ, బర్కుంటా గంగారాం, కుమ్రా సంతోష్, కుడిమేత విజయ్, పంద్రం ఆనంద్, అటెక్ దిగంబర్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు గ్రహీత డాక్టర్ సాప పండరికి ఘన సన్మానం

**కుబీర్,ఆగస్ట్ 30,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండల కేంద్రంలో అన్న బావు సాటే 105 వ జయంతి ఉత్సవాలు మాదిగ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల సమాజ సేవలో హైదరాబాదులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎక్సలెన్స్ అవార్డు ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్న డాక్టర్ సాప పండరికి మాదిగ యువజన సంఘం అధ్యక్షులు గోనేకర్ విట్టల్,సభ్యులు గోరేకర్ దేవ, వెన్నెల సతీష్, గోరేకర్ బాబు, భాస్కర్,లక్ష్మణ్,సాయినాథ్, భగవాన్,హేవన్, వడ్లూరి గంగాధర్, ఆనంద్,మాధు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ సాప పండరి మాట్లాడుతూ సాహిత్య సామ్రాట్ అన్న బావు గారు శ్రామికుల కోసం, కార్మికుల కోసం చేసిన సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఉండే దత్త ప్రసాద్, సభ్యులు కస్తూరే పోశెట్టి,జంగ్మే దత్తాత్రి, చందనే విజయ్, ఉండే సునీల్, పలువురు నాయకులు, గ్రామస్తులు,మహిళలు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ

**మందమర్రి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

మందమర్రి మండలంలోని పులిమడుగు గ్రామంలో నూతనగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శనివారం మండల తహసిల్దార్ సతీష్ కుమార్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్ లు పాల్గొని భూమి పూజ నిర్వహించారు. పులిమడుగు గ్రామంలో ఏర్పాటు చేసిన శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వారు హాజరై నూతన భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా మండలంలోని ప్రతి గ్రామంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గ్రామస్థులకు సేవలు అందించేందుకు భవన నిర్మాణం త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ సత్యనారాయణ, ఏపీఓ రజియా సుల్తానా, పంచాయతీ కార్యదర్శి ఫీల్డ్ అసిస్టెంట్ బుక్యా భూమా, కాంగ్రెస్ మండల నాయకులు నీలయ్య, గందె రాంచందర్, గ్రామస్తులు రవి, మోహన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలలో నియమాలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు: సీఐ రాజు.

**గుడిహత్నూర్ ఆగస్టు 30 మేజర్ సూర్య న్యూస్:**

ఇచ్చోడ సర్కిల్ పరిధిలోని గుడిహత్నూర్, ఇచ్చోడ, నేరడిగొండ, సిరికొండ మండలాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా సంప్రదాయబద్ధంగా నిర్వహించడానికి పోలీస్ విభాగం ప్రత్యేక చర్యలు చేపట్టిందని సీఐ రాజు అన్నారు. ఉత్సవాల సమయంలో డిజె సౌండ్ సిస్టం, కలర్స్, కలర్ పేపర్స్, లేజర్ లైట్లు, మెర్కురి లైట్స్ వంటి వాటి వినియోగం నిషేధించబడిందని అన్నారు. ఈ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ప్రజలు గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో జరుపుకొని శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు.

## గణేష్ నిమజ్జనానికి తగిన, ఏర్పాట్లు చేయాలి

**నస్పూర్, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణంలో సెప్టెంబర్ 6న జరగనున్నటువంటి గణేష్ నిమజ్జనం సందర్భంగా, మంచిర్యాల్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు అన్ని ఏర్పాట్లు చేయాలని,హిందూ ఉత్సవ సమితి నాయకులు అన్నారు. శనివారం శ్రీరాంపూర్ నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో జరిగిన, సమావేశంలో వారు మాట్లాడుతూ, సిసిసి కార్నర్ వద్ద గణనాధులకు, స్వాగత వేదిక, విద్యుత్ దీపాలు, ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రం తిరుపతి, డాక్టర్ రాజ్ కిరణ్, కర్ణకంటి రవీందర్, పూదరి ప్రభాకర్, హిందూ ఉత్సవ సమితి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు

**మందమర్రి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

ఒక వ్యక్తికి ఉన్న ఆరోగ్య సమస్య ఏమిటో గుర్తించడానికి, లక్షణాలను బట్టి వ్యాధి తీవ్రతను ముందుగానే గుర్తించి సరైన చికిత్స అందించేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారుల ఆదేశాల మేరకు ప్రధానమంత్రి టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శనివారం మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని దీపక్ నగర్ సబ్ సెంటర్ మార్కెట్ ప్రాంతంలో మండల వైద్య అధికారి రాపాక రమేష్ పర్యవేక్షణలో ఉచిత సమగ్ర వ్యాధి నిర్ధారణ పరీక్షల శిబిరం నిర్వహించి వ్యాధి, ఆరోగ్య పరిస్థితిని గుర్తించేందుకు ఎక్స్ రే, రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం క్షయ వ్యాధి నివారణకై రోగులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు వారాలకు పైగా దగ్గు లక్షణాలు ఉంటే క్షయ వ్యాధిగా అనుమానించాలన్నారు. ప్రతి ఆరోగ్య



కేంద్రంలో వ్యాధి నిర్ధారణ తెమడ పరీక్షలు ఉచితంగా చేస్తున్నారని, క్షయ వ్యాధి ఉన్నట్లుగా నిర్ధారణ జరిగితే ఉచితంగా చికిత్స అందిస్తూ, చికిత్స నివారణ పూర్తయ్యే వరకు ప్రతినెల రూ. 1000 చొప్పున పోషణ భత్యాన్ని ప్రభుత్వం అందిస్తుందని ఆయన తెలిపారు. వ్యాధి నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి ఈ వ్యాధి తొందరగా వ్యాపిస్తుందని, అందుకు అన్ని రకాల పోషకాహారాలు దొరికే ఆహారాన్ని తీసుకోవడం ఉత్తమ మార్గం అని అన్నారు. సత్వరమే వ్యాధి నిర్ధారణ జరిగి చికిత్స ప్రారంభించి వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. తుంపర్ల ద్వారా ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి చెందే ఈ వ్యాధి మద్యం సేవించే వారికి, పొగాకు నమిలే వారికి సోకే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ శిబిరంలో అవసరం ఉన్నవారికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించారు. అలాగే ఎక్స్ రే అవసరం ఉన్నవారిని 102 వాహనంలో మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లి పరీక్షల అనంతరం తిరిగి మరల వాహనంలో దిగబెట్టారు. ఈ శిబిరంలో వైద్యురాలు భవానీ, జిల్లా టిబి కో ఆర్డినేటర్ సురేందర్, సూపర్వైజర్లు, కళావతి, టిబి పర్యవేక్షణ అధికారి కుమార్, ఏఎన్ఎం లు పద్మ, జ్యోతి, ఐసీటీసీ కౌన్సిలర్ శ్రీలత, ల్యాబ్ టెక్నీషియన్ అలేఖ్య, రేష్మ, ఆర్బిఎస్కే సిబ్బంది డా పద్మ శ్రీ, అజయ్, ఆశాలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## న్యాయస్థానంలో సమన్వయ సమావేశం

**లక్షెట్టిపేట,ఆగష్టు 30,సూర్య మేజర్ న్యూస్ :**

పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయవాదులు, పోలీసులతో సమన్వయ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. లోక్ అదాలత్ ద్వారా కక్షిదారులకు



సమయంతో పాటు ఆర్థికంగా కూడా కలిసి వస్తుందని అంతే కాకుండా పెండింగ్ కేసులకు పరిష్కారం దొరుకుతుందని అవగాహన కల్పించారు. న్యాయస్థానం పరిధిలోని కేసుల సత్వర పరిష్కారానికి అందరూ సహకరించాలని న్యాయమూర్తి కోరారు. వచ్చే నెల13 న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్ లో అధిక సంఖ్యలో రాజీకి అనుకూలమైన కేసుల పరిష్కారానికి న్యాయవాదులు, పోలీసులు తగినంత కృషి చేయాలని జూనియర్ సివిల్ జడ్జి సాయి కిరణ్ సూచించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కోమిరెడ్డి సతన్న, గడికొప్పుల కిరణ్ కుమార్, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, ఏ జి పి సత్యం, భూమా రెడ్డి, జి పద్మ, సిహెచ్ సుమన్, సంతోష్, తిరుపతి స్వామి, లక్షెట్టిపేట సిఐ రమణమూర్తి,ఏఎస్ఐ రామయ్య, జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, ఎక్సైజ్ ఎస్సై మౌనిక, దండేపల్లి ఎస్సై తాసిద్దిన్, హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ పాల్గొన్నారు.

## ఉట్నూర్ సబ్ డివిజనల్ పరిధిలో నాలుగు మండలాలలో ఏకకాలంలో దాడులు -గుడిహత్నూర్, సిరికొండ, నార్నూర్, నేరడిగొండా లలో కేసుల నమోదు -4 మండలాలలో 10 మంది నిందితులపై 10 కేసులు నమోదు - పది కేసులలో 41 లీటర్ల గుడుంబా స్వాధీనం -ఉట్నూర్ ఎఎస్పీ కాజల్ సింగ్

**ఉట్నూర్,ఆగస్టు30, సూర్య మేజర్ న్యూస్ :**

సబ్ డివిజనల్ పరిధిలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం లేకుండా పటిష్టమైన పోలీసు చర్యలను చేపడుతున్నట్లు ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ తెలియజేశారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన ఆదేశాల మేరకు ఉట్నూర్ ఎఎస్పి ఆధ్వర్యంలో 4 మండలాలలో ఏకకాలంలో గుడుంబా స్థావరాల పై దాడులు నిర్వహించడం జరిగింది. ఈ దాడులలో 10 బృందాలుగా ఏర్పడి సిబ్బంది విశ్వసనీయ సమాచారం మేరకు గుడుంబా కేంద్రాలపై దాడులు చేయగా, నాలుగు మండలాలలో వివిధ గ్రామాలకు చెందిన పదిమంది పై కేసులు నమోదు చేసినట్లు వారి వద్ద నుండి దాదాపు 41 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడిన వారిపట్ల కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.



## ఇంటర్ ప్రవేశాలకు గడువు పెంచాలి

**ఖానాపూర్ టౌన్ ఆగస్టు 30 సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఇంటర్ ప్రవేశాల గడువు పెంచాలని ప్రజలు కోరుతున్నారు. ఒక కళాశాలలో చేరి, అక్కడి నుండి వేరొక కళాశాలలో చేరే విద్యార్థుల కొరకు ఉన్నటువంటి డిలీట్ ఆప్షన్ శనివారము రోజు ముగిసింది. ఇంకా చాలామంది విద్యార్థులు ఇంటర్లో ప్రవేశము పొందలేదు. మరి కొంతమంది విద్యార్థులు తాము చదువుతున్న కళాశాల నుండి డిలీట్ అయ్యి వేరొక కళాశాలకు వచ్చేసరికి అక్కడ ఇంటర్మీడియట్ అడ్మిషన్స్ సైటు స్లో కావడంతో వారికి ఏమి చేయాలో అర్థం కావడం లేదు. విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకుని మరికొన్ని రోజులు అడ్మిషన్ గడువు పెంచాలని విద్యార్థుల తల్లిదండ్రులు బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ అధికారులను పత్రికా ముఖముగా కోరుతున్నారు.

## ఘనమైన పూజలు అందుకుంటున్న గణ నాథుడు

**రామకృష్ణాపూర్, ఆగస్ట్ 30, సూర్య మేజర్ న్యూస్**

గణపతి నవరాత్రుల్లో బాగంగా రామకృష్ణాపూర్ పట్టణంలో వివిధ కాలనీలలో కొలువై ఉన్న గణనాథుడు భక్తుల నుండి ఘనమైన పూజలు అందుకుంటున్నాడు ఇందులో భాగంగా నాల్గవ రోజు భగత్ సింగ్ నగర్ ఫ్రెండ్స్ గణేష్ మండలి వద్ద భక్తులు నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి నైవేద్యం సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శనివారం సాయంత్రం మండపం వద్ద మహిళా భక్తులచే కుంకుమ పూజలు వైభవంగా నిర్వహించుకోవడం జరిగింది, ఇందులో స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీస్సులు పొందడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు.

## జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో సత్తా చాటిన విష్ణు

**మందమర్రి, ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల హైదరాబాదులో నిర్వహించిన జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో పట్టణానికి చెందిన పేగంబరం విష్ణు తన ప్రతిభతో నాలుగు పథకాలను సాధించి తన సత్తా చాటాడు. జాతీయస్థాయి బాడీ బిల్డింగ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విష్ణును సన్మానించి శిక్షణ ఇచ్చిన జీకే జిమ్ కోచ్ యజమానులను పట్టణ ఎస్సై రాజశేఖర్ అభినందించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జాతీయ స్థాయి ఐసిఎన్ బిల్డింగ్ కేటగిరీలలో జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ శిక్షకుడు విష్ణు నాలుగు పథకాలను సాధించి నేటి యువతకు ఆదర్శంగా నిలిచాడన్నారు. యువత దేహ దారుడ్యాన్ని పెంపొందించు కోవాలని కోరారు. అనంతరం పతాకాల విజేత విష్ణు మాట్లాడుతూ పట్టణం లోని జీకే ఫిట్నెస్ హబ్ యూని సెక్స్ జిమ్ వలననే ఫిట్నెస్ సాధించి బాడీ బిల్డింగ్ లో పథకాలు సాధించానన్నారు. ఈ సందర్భంగా పట్టణ యువతకు సేవలు అందిస్తున్న జిమ్ యజమానులు బింగి రాజన్న, వినయ్ కుమార్, శివ లను ఎస్ఐ తో పాటు పలువురు అభినందించారు.

## జిల్లా విద్యాధికారి సేవలకు గౌరవం.

**నిర్మల్ ఆగస్టు 30, సూర్య మేజర్ న్యూస్.**

స్వచ్ఛంద పదవి విరమణ పొందిన జిల్లా విద్యాధికారి పి రామారావు ని జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ స్థానిక సంస్థలు ఫైజాన్ అహ్మద్, అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ కిషోర్ కుమార్ సిపిఓ జీవ రత్నం డిపిఓ శ్రీనివాస్ డిటిడిఓ అంబాజీ జిల్లా ఉన్నతాధికారులు జిల్లా విద్యాశాఖ సిబ్బంది మండల విద్యాధికారులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ సంఘం నేతలు పాల్గొన్నారు.